పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

గర్రమ్ పాఠశాల భవనము

రేకులన్నీ ధ్వంసం

ఈదురు గాలులకు రేకులన్నీ ఎగిరిపోయిన వైనం

రెండు సంవత్సరాలుగా శిథిల వ్యవస్థలో ఉన్న భవనంలోనే పాఠశాల నిర్వహణ

వర్షాకాలంలో పాఠశాలలో సెలవులు

పాఠశాల భవనం మరమ్మతులు చేపట్టాలి

బుంగాపుట్టు పంచాయితీ ఉప సర్పంచ్ కొర్ర సీతారాం

ముంచంగిపుట్టు, పెన్ పవర్ జూలై 25

భారీ ఈదురు గాలులకు పాఠశాల భవనం పైరేకులన్నీ ఎగిరిపోయి ధ్వంస మయ్యాయి. వర్షం పడితే చాలు ఆ పాఠశాలకు సెలవు దినమే. రెండు సంవత్సరాలుగా శిథిల వ్యవస్థలో ఉన్న ఆ పాఠశాల భవనములోనే విద్యార్థులతో పాఠశాల నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ పాఠశాల విద్యార్థులు సుమారు 20 మంది వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప సర్పంచ్ కొర్ర సీతారాం తెలిపారు. ఉప సర్పంచ్ పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, అత్యంత మారుమూల బుంగాపుట్టు పంచాయితీ, గర్రం గ్రామంలో

4

మారుమూల "రోడ్ల"కు...

"సెల్ టవర్" పేరిట తూట్లు

కేబుల్ నిర్మాణం కొరకు తీసిన గొయ్యి లతో శిధిలం

కొయ్యూరు పెన్ పవర్ జూలై 25:

మండలంలోని పలుమారుమూల గ్రామాలకు నిర్మించిన రోడ్లకు సెల్ టవర్ నిర్మాణ నిర్వాహకులు గోతులతో తూట్లు పొడుస్తున్నారు. దీనితో ఇటీవల నిర్మించిన అందమైన రోడ్లు కూడా శిథిలమై

ప్రభుత్వం మారిన మేం మారం.

మా రూటే సపరేటు

సచివాలయ సిబ్బందికి యూనిఫాం ఉన్నట్టా.. లేనట్టా?

సిబ్బంది పాటించని యూనిఫామ్ కోడ్. ఎవరికి సార్ అనాలో తెలియక తికమకలో ప్రజలు.

ప్రభుత్వం మారిన.. మారని సిబ్బంది తీరు..

సంతబొమ్మాలి, పెన్ పవర్, జులై 25.

డాక్టర్ ఎవరో, పేషెంట్ ఎవరో తెలియని చందంగా మారింది సచివాలయ సిబ్బంది తీరు.అధికారులు పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ వినకుండా ఏ ప్రభుత్వం అయితే మాకేంటి, మా

4

ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారదా!

అస్తవ్యస్తంగా బోరుబద్ర ఆసుపత్రి -జాడ లేని లక్కివలస ఎంఎల్ హెచ్ పి

ఆరోగ్య మిత్ర ఎక్కేసిన వైద్యాధికారిణి

సంతబొమ్మాలి, పెన్ పవర్, జులై 25

ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేందుకు రూ. కోట్లతో అన్ని వసతులు కల్పిస్తున్నామని ఇటు పాలకులు అటు అధికారులు గొప్పలు చెబుతున్నారు. అయితే మండలంలో బోరుభద్ర ఆసుపత్రి పనితీరు చూస్తే ఇక్కడ అందుకు భిన్నంగా ఉంది. బోరుబద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కడ చూసినా మందులు అస్తవ్యస్తంగా పడి ఉన్నాయి. బాత్రూములలో పీపీ కిట్లు చెత్త కుప్పలుగా దర్శ నమిస్తున్నాయి. రోగులకు ఇవ్వాల్సిన మందులు ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలుగా పడి ఉండడంతో ఇస్తున్న మందులు కాలం చెల్లినవా, మంచివా అంటూ పలువురు అనుమానాలు

నిస్వార్థ రాజకీయం...

సొంత గృహం నిర్మించుకోలేని వైనం

ఆ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఈ గృహం

చింతపల్లి జూలై 25 పెన్ పవర్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో క్రియా శీలక కార్యకర్తగా పని చేసి సుదీర్ఘకాలం (సు మారు 20 ఏళ్లు) మండలాధ్యక్షుడుగా సేవలు అందించిన వ్యక్తి షేక్ నాజర్ వల్లి. నాటి ఎన్టీఆర్ ప్రభు త్వంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యునిగా పనిచేశారు. ఎన్టీఆర్ వద్ద గుర్తింపు పొందిన నాయకునిగా వక్ఫ్ బోర్డు చైర్మన్ గా నియమింప బడ్డారు. వ్యక్తిగత ప్రయోజనాల కన్నా ప్రజా ప్రయోజనాలే మిన్న అని భావించి ప్రతి మహానాడులోనూ ఐదవ షెడ్యూల్ ఏరియాలో జీవిస్తున్న గిరిజనేతరులకు నివాస గృహాలకు రేకులు మంజూరు చేయాలని ప్రతిసారి అర్జీలు అందజేశారు. నాటి చింతపల్లి నియోజకవర్గంలో రెండుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ, మరో రెండు పర్యాయాలను టీడీపీ ఉమ్మడి అభ్యర్థి సిపిఐ కి చెందిన గొడ్డేటి దేముడు విజయంలో కీలక పాత్ర పోషించారు. 37 ఏళ్ల తన రాజకీయ జీవితంలో గృహం నిర్మించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. గిరిజనేతరుడైన తనకు ప్రత్యక్ష రాజకీయాలలో పోటీ చేసే అవకాశం

తరువాయి 4లో..

ఎర్రమట్టి దిబ్బలను పరిరక్షించుకోవాలి

డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలి

లేనిపక్షంలో సత్యాగ్రహం చేయడానికి సిద్ధం

కలుషితమవుతున్న భూగర్భ జలాలు

హార్స్ క్లబ్ ను వేరే ప్రాంతాలకు తరలించండి

పర్యావరణ ఉద్యమకారులు, "వాటర్ మేన్" రాజేంద్రసింగ్

విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 25

ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పడిన భౌగోళిక వారస్వ సంపదయైన ఎర్రమట్టి దిబ్బలను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపైన ఉంటుందని పర్యావరణ ఉద్యమకా రులు వాట్ మేన్ ఆప్ ఇండియా రాజేంద్రసింగ్ పిలుపునిచ్చారు. ఆయన ఈ రోజు విశాఖపట్నం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ముడసర్లోవ జలాశయం డంపింగు యార్డు హార్సు క్లబ్ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం భీమిలి దగ్గర వున్న ఎర్రమట్టి దిబ్బల ప్రాంతంలో పర్యటించారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఎర్రమట్టి దిబ్బల విధ్వంసాన్ని ఆయనకు ప్రముఖ పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా రాజేంద్రసింగ్ గారు మీడియాతో మాట్లాడుతూ ఎర్రమట్టి దిబ్బలు పర్యావరణ సహజ సంపదని ఇలాంటి భౌగోళిక వారసత్వ సంపదలో దేశంలో ఒక్క తమిళనాడులో తప్ప మరెక్కడా లేవని అలాంటి సంపదను మనం కాపాడుకోవాలని ఈ ఎర్రమట్టి దిబ్బలను

తరువాయి 4లో..

వార్త కథనాలను స్పందించి గ్రామంలో పర్యటించిన మండల రెవెన్యూ అధికారులు

పనసలో ఇళ్ళులు ధ్వంసమై నిరాశ్రయులైన కుటుంబాలకు 25 కేజీల చోప్పున బియ్యం అందించిన మండల తహసిల్దార్ రఫిజాన్.

చెట్టు పడి గృహాలు ధ్వంసమైన కుటుంబాలను ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలి.

వనుగుమ్మ పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కీ.

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25

ఇటీవల కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు భారీ వృక్షం విరిగిపడి గృహాలపై పడటంతో ఇండ్లు ధ్వంసం అయ్యి నిరాశ్రయులైన మూడు కుటుంబాలకు మండల తహసిల్దార్ రఫీజాన్

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

గర్రమ్ పాఠశాల భవనము

రేకులన్నీ ధ్వంసం

పాఠశాల భవనం పైరేకులన్నీ ఈదురు గాలులకు ధ్వంసమయాయని, వేరే ప్రత్యామ్నయం లేక శిథిల వ్యవస్థలో ఉన్న భవనంలోనే పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నారని, వర్షం పడితే చాలు గర్రం పాఠశాల మూత బడుతుందన్నారు. గ్రామంలో సుమారు 40 కుటుంబాలుగా 220 జనాభా కలిగి ఉన్నారని, సుమారు 20 మంది విద్యార్థులు పాఠశాలలో చదువు కుంటున్నారన్నారు. పాఠశాల భవనం శిథిల వ్యవస్థలో ఉన్న విషయాన్ని పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్తులు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారని, గత రెండు సంవత్సరాల క్రితం భారీ ఈదురుగాలులతో పాఠశాల భవనము పై రేకులన్ని ఎగిరి ధ్వంసం అయ్యాయన్నారు. అప్పటినుండి పలుమార్లు విద్యాశాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పాఠశాల పై కప్పు లేకపోవడంతో వర్షం కురిసినప్పుడల్లా పాఠశాలకు ఉపాధ్యాయులు సెలవులు ప్రకటిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. కనీసం రేకులైనా ప్రభుత్వం కొని పెడితే విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులతో కలిసి శ్రమాధానంతో మరమ్మతులు పనులు చేస్తామన్నారు. పాఠశాల భవనము మరమ్మతులకు ఎంతో నిధులు ఖర్చుకావని, విద్యాశాఖ అధికారులు స్పందిస్తే ఈ విద్య సంవత్సరం నుంచే ఆ భవనంలో తరగతుల నిర్వహణ కొనసాగించవచ్చు అన్నారు. ఈ టిడిపి ప్రభుత్వంలో నైనా పాఠశాల భవనము మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఉప సర్పంచ్ సీతారాంతో పాటు గ్రామ పెద్దలు కొర్ర సహదేవ్, టీమ్ బోరో ధనుర్చాయ్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం మారిన మేం మారం.

మా రూటే సపరేటు

రూటే సపరేటు అన్నట్టుంది సిబ్బంది తీరు. ఇక వివరాల్లోకి వెళితే గత ప్రభుత్వం సచివాలయ సిబ్బందికి యూనిఫామ్ తప్పనిసరి చేయగా, ఇప్పటి టీడీపీ ప్రభుత్వం సచివాలయం సిబ్బందికి యూనిఫామ్ పై ఎటువంటి కొత్త ఆచరణలు విడుదల చేయకపోయినప్పటికీ , సిబ్బంది ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అభాసుపాలు అవ్వటానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయానికి వచ్చే సమయంలో అక్కడ అధికారులు ఎవరో లబ్ధిదారులు ఎవరో గుర్తించలేని పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని సచివాలయాలలో చూస్తే ఉద్యోగులు సమయానికి రాకపోవడం,వచ్చిన వాళ్ళు ఏం పని చేస్తున్నారు,ఎవరు వస్తున్నారో,ఎవరు వెళ్తున్నారో పర్యవేక్షించే నాధుడే లేడు. ప్రత్యేకంగా వాళ్లకి నియమించిన యూనిఫామ్ కోడ్ కూడా పాటించక పోవడంతో పలు విమర్శలు ఉండనే ఉన్నాయి. ప్రభుత్వం మారిన ఇంకా సచివాలయ సిబ్బంది తీరు మారలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గురువారం విలేకరి బృందం లక్కివలస , మేఘవరం, లింగూడు, హెచ్ ఎన్ పేట, సచివాలయాలను పరిశీలించగా సిబ్బంది ఏ ఒక్కరు కూడా యూనిఫామ్ కోడ్ పాటించకపోవడం గమనార్హం. దీనిపై ఎంపీడీవో ను వివరణ కోరగా యూనిఫామ్ మార్పులపై ఎటువంటి జీవోలు రాలేదని, యూనిఫామ్ తప్పనిసరిగా సచివాల సిబ్బంది ధరించాలని ఆమె తెలిపారు. ఇకపై సచివాలయాలు పర్యవేక్షించి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

మారుమూల "రోడ్ల"కు...

"సెల్ టవర్" పేరిట తూట్లు

నిరుపయోగంగా రాకపోకలకు ఇబ్బందిగా మారిపోతున్నాయి. మండలంలోని బూదరాళ్ళ, మఠం భీమవరం, యు చీడి పాలెం, అంతాడ, మర్రివాడ తదితర పంచాయతీల్లోని పలు మారుమూల గ్రామాలకు టీ డబ్ల్యూ, పి ఆర్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో గ్రావెల్, తారు, మెటల్ రోడ్లను నిర్మించడం జరిగింది. అయితే ఇదే సమయంలో ఈ మారుమూల గ్రామాలకు ఎయిర్టెల్, జియో, బిఎస్ఎన్ఎల్ సంస్థలకు చెందిన సెల్ టవర్లు కూడా మంజూరు అవ్వడంతో ఈ గ్రామాలకు గిరిజనులు ఎంతో సంబర పడిపోయారు. అయితే వీరి ఆనందం మూడు నాళ్ల ముచ్చటగానే తయారయ్యింది. దీనికి కారణంగా సెల్ టవర్ నిర్మాణ నిర్వాహకులు కేబుల్ నిర్మాణం కొరకు ఇటీవల నిర్మించిన రోడ్లమీద గోతులు తీసే సారు. దీనితో ఈ రోడ్ల నిర్మించిన మూడు నాళ్లకే శిథిల వ్యవస్థకు చేరుకుంటున్నాయి. దీనితో రాకపోకులకు కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడటంతో గిరిజనులు ఎంతో ఆ సౌకర్యం చవి చూస్తున్నారు. అయితే ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ ఒక ప్రశ్నకు సమానంగా తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారదా!



వ్యక్తం చేస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆసుపత్రిలో ఏఎన్ఎం లకు, వైద్య సిబ్బందికి ఆదర్శంగా నిలవాల్సిన వైద్యాధికారిణి ఆరోగ్య మిత్ర కౌంటర్ పై కూర్చునే విధానమే విద్యాధికారిణి పనితీరుకు అద్దం పడుతోంది. అలాగే లక్కివలస విలేజ్ క్లినిక్ హెల్త్ సెంటర్ లో ఉండాల్సిన ఎంఎల్ హెచ్ పి రెండు నెలలుగా జాడ లేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. లక్కివలస విలేజ్ హెల్త్ క్లినిక్ లో కొన్ని సందర్భాల్లో వైద్య సేవలు అందక పలువురు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లో కొన్ని సందర్భాల్లో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై బోరుభద్ర వైద్యాధికారి డాక్టర్ అవని కి వివరణ కోరగా లక్కివలస ఎమ్ ఎల్ హెచ్ పి లాస్ ఆఫ్ పే లో సెలవులు తీసుకున్నారని తెలిపారు. బోరుభద్ర ఆసుపత్రి డాక్టర్ రెడ్డిస్ కంపెనీ ఆధ్వర్యంలో నాడు నేడు పనులు అవుతున్నాయని, పూర్తయిన వెంటనే అన్ని గదులు వినియోగంలోకి వస్తాయన్నారు.

సొంత గృహం నిర్మించుకోలేని వైనం

లేకపోయినప్పటికీ మన్య ప్రాంత ప్రజలతో మమేకమై జీవించే ఆయన మన్య ప్రజలకు శ్రేయస్సు కోసం అదే క్రమంలో మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతానికై అహర్నిశలు శ్రమించారు. అనుకోని విధంగా ఆయన కిడ్నీ సమస్యకు లోనయ్యారు. ఐదేళ్లపాటు డయాలసిస్ చికిత్స పొందారు. డయాలసిస్ పొందుతూనే ఆర్థికంగాను, మానసికంగానూ చితికిపోయారు. చంద్రబాబు నాయుడుని ప్రత్యక్షంగా కలసి తన గోడు వెల్లబోసుకుంటే మేలు చేస్తారని భావించారు. 2019 ఎన్నికలకు ముందు విజయవాడలో చంద్రబాబునాయుడు ను కలిసే ప్రయత్నం చేశారు. తాను చికిత్స పొందిన ఒరిజినల్ బిల్స్ ఆయనకు అందజేస్తే సీఎం రిలీఫ్ ఫండ్ దక్కుతుందని, అదే క్రమంలో తన ఆర్థిక పరిస్థితి, గృహ నిర్మాణం గురించి అడగాలని ఒక రోజంతా పరితపించారు. ఎట్టకేలకు చంద్రబాబును కలవాలనే తలంపుతో అనారోగ్యంతో ఉన్నప్పటికీ భార్య సహాయంతో జనాన్ని తోసుకొని చంద్రబాబును కలిసే ప్రయత్నం చేసినప్పటికీ అధికారంలో ఉన్న ఆయనను కలవలేకపోయారు. సీఎం రిలీస్ ఫండ్ కొరకు తన వైద్య పరీక్షల మరియు మందులు కొనుగోలు చేసిన ఒరిజినల్ బిల్స్ ఫైల్ చంద్రబాబు ప్రత్యేక కార్యదర్శుల చేతికి అందజేశారు. అనంతరం జరిగిన ఎన్నికలలో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత నియోజకవర్గాల స్థాయి సమావేశంలో భాగంగా విశాఖపట్నం వచ్చిన చంద్రబాబు నాయుడును మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, మత్యరాస మణికుమారి, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బొర్ర నాగరాజు లు, పాడేరు నియోజకవర్గ పార్టీ శ్రేణుల సాక్షిగా సతీసమేతంగా చంద్రబాబు నాయుడును కలిసిన నాజర్ వల్లి తన ఆరోగ్య, గృహ నిర్మాణ సమస్యలను విన్నవించుకున్నారు. స్పందించిన చంద్రబాబు నాయుడు గిడ్డి ఈశ్వరి, ఎంవివి ప్రసాద్, నాగరాజులను సమస్య అడిగి తెలుసుకున్నారు. గిరిజనేతరుడైన ఆయనకు ఐదవ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదని వారుచంద్రబాబు దృష్టికి తీసుకురావడంతో పక్కనే ఉన్న మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు షిఫ్ట్ షెడ్యూల్ ఏరియా కు దూరంగా నర్సీపట్నం కి దగ్గరలో స్థలం కేటాయించి గృహం నిర్మించి ఇస్తానని చంద్రబాబు నాయుడు సాక్షిగా హామీ ఇచ్చారు. ఈ క్రమంలో చంద్రబాబు నాయుడు పార్టీ అధికారంలో ఉంటే అన్ని విధాల ఆదుకునే వాళ్లమని, ఆయనకు పార్టీ పరంగా లక్ష రూపాయలు ప్రకటించారు. అనంతరం ఆయనను అటు పార్టీ గాని, ఇటు పార్టీ ప్రముఖులు గాని పట్టించుకోకపోవడంతో గడచిన వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అందించిన డయాలసిస్ పెన్షన్ పదివేల రూపాయలతోనే రెండు మూడేళ్లు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, 37 ఏళ్ల రాజకీయ జీవితంలో గృహం నిర్మించుకోలేకపోయానని, పిల్లలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుకోలేకపోయామని మదనపడుతూ 2022 మార్చ్ ఏడో తారీఖున పాడేరు ఏరియా ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కనీసం ఆ గృహం కూడా నిలువ నీడలేని విధంగా శిదిలావస్థకు చేరింది. కవర్లు కప్పినా ఆ గృహంలో ఉండే వీలు లేక కుమారులు అద్దె గృహాలలో జీవనం సాగిస్తుండగా, ఆయన భార్య మాత్రం కూలిపోతున్న ఆ ఇంటిలోనే భర్త నాజర్ వల్లి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాలం వెళ్ళ దీస్తున్నారు. నాడు ఎమ్మెల్యేగా ఉన్న గిడ్డి ఈశ్వరి కూడా నాజర్ వలి కి గృహ నిర్మాణ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. కానీ 2019లోనూ, 2024 లోనూ ఆమె పరాజయం పాలు కావడంతో నాగర్ వల్లి కి ఆమె ఇచ్చిన హామీను నెరవేర్చలేకపోయారని, ప్రస్తుతం పార్టీ అధికారంలోకి వచ్చిన కారణంగా స్పీకర్ గా ఉన్న అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ తీసుకుని కీర్తిశేషుడు నాజర్ వల్లి గృహ నిర్మాణ కోరికను తక్షణమే పరిష్కరించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ఆ కుటుంబ సభ్యులను చంద్రబాబు నాయుడు సమక్షంలో ప్రవేశపెట్టి వారి గోడు ముఖ్యమంత్రికి విన్నవించుకునేందుకు కృషి చేయాలని నాజర్ వల్లి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

వార్త కథనాలను స్పందించి గ్రామంలో పర్యటించిన మండల రెవెన్యూ అధికారులు

25 కేజీల చొప్పున బియ్యాన్ని అందించారు. పత్రికలలో వార్త కథనాలపై స్పందించిన ముంచంగిపుట్టు మండల తహసిల్దార్ తమ సిబ్బందితో పనస గ్రామంలో పర్యటించారు. ఈ విషయమై వనుగుమ్మ పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కీ పాత్రికేయులకు అందించిన సమాచారం ప్రకారం...పనస గ్రామంలో వర్షాల వల్ల గ్రామ మధ్యన రచ్చబండ దగ్గర ఉన్న భారీ వృక్షం విరిగిపడి మూడు ఇండ్లపైకి ఉడేలు మహాదేవ్, కిరసాని రొయిల, కిరసాని దన్ మొత్తి అను వారి ఇండ్లపైన భారీ వృక్షం పడి, దానివల్ల మూడు కుటుంబాలు ఉండడానికి ఇల్లు లేక నిరాశ్రయులు అయ్యారనే వార్త పత్రికలలో వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయం మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా మండల తహసిల్దార్ రఫిజాన్ తమ సిబ్బందితో గ్రామంలో పర్యటించి నిరాశ్రయులైన మూడు కుటుంబాలకు 25 కిలోల చొప్పున రేషన్ బియ్యాన్ని అందించారని సర్పంచ్ మిల్కీ తెలిపారు. బాధిత కుటుంబాలతో మాట్లాడిన తహసిల్దార్ ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి నివేదిక పంపనున్నట్లు తెలిపారన్నారు. గృహాలను కోల్పోయి భార్యాబిడ్డలతో పక్కవారి ఇంట్లో తలదాచుకునే దయానియ పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం స్పందించి బాధితులకు నూతన గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు బియ్యం పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి, సచివాలయం వీఆర్ఓ, సర్పంచ్ భర్త నీలంబరం, బాధిత కుటుంబాలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారని సర్పంచ్ మిల్కీ తెలిపారు.

ఎర్రమట్టి దిబ్బలను పరిరక్షించుకోవాలి

ఎకో టూరిజంగా అభివృద్ధి చేస్తే, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు విశాఖ సందర్శిస్తారని తెలియజేసారు. విశాఖ మెగా సిటీకి నాలుగు వైపులా ఉన్న చారిత్రక సంపదతో దేశంలోనే ప్రాముఖ్యత సంతరించుకుందని కొనియాడారు. ముడసర్లోవ సందర్శించినపుడు జలాశయం కలుషితమైందని, దీనికి ప్రధాన కారణం దాని దగ్గర్లో వున్న డంపింగ్ యార్డు అని, ఆ డంపింగ్ యార్డులో ఉన్న వ్యర్థ పదార్థాలు జలాశయంలోకి ప్రవేశించి నీటిని కలుషితం చేస్తున్నాయని ఆయన వివరించారు. తక్షణమే ఈ జలాశయం దగ్గర డంపింగ్ యార్డు తొలగించాలని, లేనిచో ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు తాను సత్యాగ్రహం చేస్తానని హెచ్చరించారు. అలాగే జలాశయం ప్రక్కన హర్స్ క్లబ్బు ఏర్పాటు చేయడాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. హార్స్ క్లబ్బు నగరంలో ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి జలాశయాల వద్ద ఏర్పాటు చేసి, వాటిని నాశనం చేయడం తగదని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ గారు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రి పవన్ కళ్యాణ్ గారు విశాఖ కాలుష్యంపైన ముడసర్లోవ పరిరక్షణ పైన చాలా చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేసారు. జనసేన ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన విధ్వాంసాలను జలాశయ కాలుష్యాలను నివారణ చర్యలు చిత్త శుద్ధితో పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రకృతి సిద్ధంగా విశాఖ నగరానికి భౌగోళిక వారసత్వ సంపద సహజసిద్ధంగా భగవంతుడు ఇచ్చిన ఆస్తిగా ఆయన అభివర్ణించారు. దానిని కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై ఉన్నాదని తెలియజేసారు. విశాఖ పర్యావరణం నగర రియల్ ఎస్టేట్ వ్యాపారం వలన చాలా నష్టం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఎం.సి. కార్పొరేటర్ మూర్తి యాదవ్, భౌగోళిక శాస్త్రవేత్త రాజశేఖర్ రెడ్డి,పర్యావరణ వేత్త జి.వి.రత్నం,తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం చేయండి...

మణ్య గిరి సంఘాల నాయకులు

పార్వతీపురం పెన్ పవర్ జూలై 25

ఏకవల్యలో ఉపాధి కోల్పోయిన గిరిజన కార్యాలయం సిబ్బందికి న్యాయం చేయాలని గిరిజన సంఘాల నాయకులు పాలక రంజిత్ కుమార్, పల్ల సురేష్, ఇంటికుప్పల రామకృష్ణ, ఆరిక చంద్రశేఖర్, రొబ్బ లోవరాజులు డిమాండ్ చేసారు. ఈమేరకు ఉపాధి కోల్పోయిన గిరిజన అభ్యర్థులు రాజశేఖర్, లావణ్య, బంగారమ్మలతో కలిసి పార్వతీపురం ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రుక్మాంగదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏకలవ్య రెగ్యులర్ నియామాకాల్లో భాగంగా ఉపాది కోల్పోయిన వారిలో కేవలం ఇద్దరు గిరిజనేతరులకు మాత్రమే నియామకం ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని...? ప్రశ్నించారు. గిరిజనులకు జరిగిన అన్యాయం కాదా...? అని ప్రశ్నించారు. ఇందుకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన గురుకుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీలే భాధ్యత వహించాలని డిమాండ్ చేసారు.ఇదేనా గిరిజన సంక్షేమం అని ప్రశ్నించారు. ఉపాధి అవకాశాలు కోల్పోయిన అభ్యర్థులు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని కోరారు. జి.రమేష్, డి.తేజేశ్వరి లకు(గిరిజనేతరులకు) ఇచ్చినట్లు తమకు ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

టీడీఆర్‌ల అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే పల్లా



గాజువాక పెన్ పవర్, జూలై 25

విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ 2020-2024 ప్లాన్ మాడిఫికేషన్ చేసి టీడీఆర్ స్కామ్ కి వినియోగించారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు.అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై పల్లా మాట్లాడుతూ మాడిఫికేషన్ ను ఆసరాగా తీసుకుని ఎక్కడైతే రెస్ట్రిక్టెడ్ జోన్స్ ఉంటాయో ఆ జోన్స్ లో అన్నీ మార్చి వాటికి టీడీఆర్ ఇవ్వడం జరిగిందన్నారు.అదేవిధంగా టైటిల్ డీడ్ లేని వాటికి కూడా టిడీఆర్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఎప్పటి నుండో వున్నటువంటి జాలారిపేట వాళ్లకి ఫైల్ మూవ్ చేసి టీడీఆర్ ఇచ్చారని,అదేవిధంగా విశాఖపట్నంలో సిబిసిఎన్ సి అనే క్రిస్టియన్ స్థలం ఉందని దానికి ఎటువంటి రోడ్డు సాధ్యపడదని తెలిసీ కూడా అలాంటి రోడ్డుకి సుమారు 60 కోట్లు టిడీఆర్ ఇచ్చారని తెలిపారు.దీనిపై విచారణ జరిపించాలని కోరారు.గత పాలకులు ఎవరైతే ఉన్నారో వాళ్లందరి పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆటోనగర్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించాలని కోరుతూ వినతి

గాజువాక: పెన్ పవర్, జూలై 25

న్యూ డిల్లీ నార్త్ ఎవెన్యూ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి క్యాంపు కార్యాలయంలో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. గాజువాక 70 వార్డు ఆటోనగర్ లో వున్న ఎమ్ యస్ ఎమ్ ఈ నూతన రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించాలని మరియు డైరెక్టర్ ని నియమించాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమలను అభివృద్ధి చేయడం కోసం వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఆటోనగర్ ఎమ్ యస్ ఎమ్ ఈ కార్యాలయాన్ని రెండు సంవత్సరాలుగా ప్రారంభించలేదని అన్నారు. వెంటనే ప్రారంభించి క్లస్టర్లు అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పురంధేశ్వరి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ధర్నాలో పాల్గొన్న పేడాడ రమణి కుమారి

ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 25

ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ధర్నాలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరసన దీక్ష చేపట్టారు. ఏపీలో అరాచక పాలన సాగుతోందంటూ వీడియోలు, ఫోటోలు ప్రదర్శించారు. మరోవైపు ఈ ధర్నాకు పలు పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. వివిధ పార్టీల నేతలు ధర్నాకు హాజరై వైఎస్ జగన్‌కు మద్దతు పలికారు.

ఐఐటిలో సీటు సంపాదించిన విద్యార్థిని.. అభినందించిన ఎమ్మెల్యే గణబాబు తనయుడు

గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 25

పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ వార్డు యూనిట్ ఇంచార్జ్ కోలాడి శంకర్ కుమార్తె ఐఐటి ఖరగ్పూర్ లో సీటు సంపాదించిన సందర్భంగా ఆమెను పశ్చిమ శాసనసభ్యులు గణబాబు తనయుడు మౌర్య సింహ అభినందించారు.

పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సంద ర్శించిన డా.శంఖబ్రత బాగ్చి

విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 25

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.విశాఖ నగరంలో గల పెందుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. గురువా రం పెందుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ గారు పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలిం చారు , స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాల ను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలిం చిన సిపి గారు స్టేషన్ నందు సిబ్బంది ఏ ఏ విధులు నిర్వర్తిస్తున్నారో ప్రజలకు తెలియజేసే విధముగా ఆయా విధులు నిర్వహిస్తున్న చోట్ల నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు, స్టేషన్ తో పాటుగా మరుగుదొ డ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశిం చారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాల ని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు.సిబ్బందితో మాట్లా డుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు , సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అదేవిధముగా సిబ్బందికి కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని



పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సి.పి గారు స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలనీ,బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు, ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీచేశారు. శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలు ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో యెటువంటి దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రొసీక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవా లని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాల నీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు.

ఫేక్ ప్రచారాలు మానకపోతే ఆల్ ఫేక్ జగన్‌గా

చరిత్రలో మిగిలిపోతారు మాజీ సీ.ఎం జగన్

విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 25

ఇంట్లో ఒక బిడ్డకే తల్లికి వందనం పథకమని ఫేక్ జీ.వో. తయారు చేసి పెయిడ్ బ్యాచ్ తో సోషల్ మీడి యాలో ఫేక్ ప్రచారం సాగించారు.బిడ్డలు ఎంత మంది ఉన్నా పథకం వర్తిస్తుందని మా యువ నాయకుడు నారా లోకేష్ ఇచ్చిన క్లారిటీతో మీ ఫేక్ ప్రచారాలను జనం ఛీ కొడుతున్నారు. (ట్విట్టర్) వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివా సరావు ఫైర్ జులై 1వ తేదీన పెన్షన్లు ఇవ్వలేమ ని ఫేక్ ప్రచారం చేశారు, వాలంటీర్ పాత్రలేకుం డా సచివాలయం సిబ్బం దితో ఒకేరోజు పెన్షన్లు అందించాం.2 వేల పెన్షన్ 3 వేలకు పెంచుతామ ని చెప్పి ఐదేళ్లకు గానీ 3 వేలు చెయ్యని మీ చిత్త శుద్ధి ఎక్కడ..? చెప్పింది చెప్పినట్టుగా 4 వేల పెన్షన్ కు ఏప్రిల్, మే, జూన్ నెలల ఎరియర్స్ 3 వేలు కలిపి జులై 1వ తేదీన 7 వేల పెన్షన్ ఇచ్చిన చంద్రబాబు నాయుడు నిబద్ధత ఎక్క డ..? క్లిష్ట సమస్యలకు సైతం పరిష్కారం చూప గల ట్రబుల్ షూటర్ మా నాయకుడు చంద్రబా బు నాయుడు,హూద్ హూద్ లో విశాఖ ప్రజల కు పెద్దన్నలా అండగా నిలబడినా, రాజధాని లేని విభజిత రాష్ట్రానికి ఏ కష్టం తెలీకుండా ముందుకు నడిపించినా ఆయనకే సాధ్యం, సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజల కోసం పుట్టిన పార్టీ మాది. ఐదేళ్లు జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా, ఆఖరి 3 నెలల్లో 6 వేల పోస్టులలో ఫేక్ మెగా డీఎస్సీ తో నిరుద్యోగులను మోసం చేసి మీరు చరిత్ర హీనులవ్వగా, అధికార పగ్గాలు తీసుకున్న తక్షణమే 16,347 పోస్టుల లో మెగా డీఎస్సీ ప్రకటించి మా నాయకుడు చరిత్ర సృష్టించారు, ప్రైవేట్ ఆస్తులను దోచుకోవ డానికి మీరు తీసు కువచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ బ్రిటీష్ పాల న తలపిస్తే, దాన్ని రద్దు చేసి ప్రజల పక్షాననిల బడిన ప్రజా నాయకుడు చంద్ర బాబునాయు డు, అమరావ తికి 15 వేల కోట్లు, పోలవరానికి 10 వేల కోట్లు.ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 60 వేల కోట్ల కు పైగా వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ లేదని స్పష్టమైన ప్రకటన వచ్చింది. కూటమి అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే రాష్ట్రం సాధించిన అతి పెద్ద విజయాలివి. రాబో యే రోజుల్లో మరిన్ని శుభవార్తలు గ్యారెంటీ ఐదేళ్లలో అస్తవ్యస్తమైన రాష్ట్రం యాభై రోజు ల్లోనే కుదురుకునే దిశగా పయనిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పు డు రాష్ట్రం మంచి కోసం కనీసం పట్టించుకోని మీరు అధికారానికి దూరమైతే మాత్రం అల్లాడి పోతూ, ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర పతి పాలన పెట్టాలని ఢిల్లీలో నిన్న మీరు చేసిన హడావిడి కూడా ప్రజలు చూస్తున్నారు. ప్రజా ప్రభుత్వంపై ఫేక్ ప్రచారాన్ని మానకపోతే ప్రజలు మీకు ఆల్ ఫేక్ జగన్ బిరుదు ఖాయం చేస్తారు.

శ్రీ స్వామివారికి బంగారు ఆభరణం, వెండి బిందె.. బహుకరించిన మేడపాటి నరసింహ వరహాల రెడ్డి

సింహాచలం, పెన్ పవర్, జూలై 25

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీ స్వామి వారికి బంగారు ఆభరణం, అష్టలక్ష్మి అమ్మ వారి వెండి బిందె ఈవో శ్రీనివాసమూర్తి చేతుల మీదుగా మేడపాటి నరసింహ వరహాలరెడ్డి బహుకరించారు. సింహాచలం దేవస్థానంలో 000-015-000 గ్రాముల బంగారు హారాన్ని 000-738-000 గ్రాముల వెండి అష్టలక్ష్మి వెండి బిందెను మేడపాటి వరాహల రెడ్డి అనే భక్తుడు భక్తితో దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి చేతుల మీదుగా గురువారం ఉదయం ఆలయంలో సమర్పించుకున్నారు. ఆలయ ఏ ఈ ఓ ఆనంద్ కుమార్, అర్చకులు రమణమూర్తి, సీతారామాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి దాతను అభినందించారు.

ప్రమాద భీమా(5లక్షలు) డ్రైవ్

జనసేన పార్టీ సభ్యుత్వం నాయుకులు ములకలపల్లి వంశీ

విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 25

జనసేన పార్టీ సభ్యుత్వం మరియు ప్రమాద భీమా (5లక్షలు) డ్రైవ్ గురువారం జూలై 25 ఉద యం 9 గంటలజ నుండి 4వ విడత జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జనసేన పార్టీ నాయుకులు ములకలపల్లి వంశీ ఆధ్వ ర్యం లో పెదగంట్యాడ జంక్షన్ లో విజయప్ర దంగా జరిగింది. ఈ సందర్భంగా గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు అదేశలు మేరకు జన సేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సి.ఏం.పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కార్యకర్తలకు, వాళ్ళ కుటుంబాలకు అండగా ఉండేలా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం తీసుకురావటం జరిగింది. జనసేన పార్టీ నాయుకులు, కార్యకర్త లు ఎంతో ఉత్సాహంతో ఈ సభ్యుతం కార్యక్ర మం నిర్వహిస్తున్నారు ఈ నెల 28 వ తో ముగి యానుండంతో ప్రతి కార్యకర్త ఈ అవకాశానికి సాధ్వినియోగం చేసుకోవలసిందిగా కోరుకుంటు న్నాము. ఈ కార్యక్రమంలో 75 వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు కోన చిన్న అప్పారావు , జనసే న పార్టీ నాయుకులు యల్లబిల్లి గోవిందరా వు , వంగళపూడి అప్పలరాజు , గంట్యాడ మూర్తి, కనకరాజు , కుమార్ , జ్యోతి రెడ్డి , నీలపు శ్రీనివాస్, మరియు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జివియంసి కమిషనర్ సంపత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపిన 12 వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్

విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 25

గ్రేటర్ విశాఖపట్నం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సంపత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ విశాఖ 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్. ఈ సందర్భంగా ఆమె మన అంశాలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చి వార్డు పర్యటన చేయవలసిందిగా ఆయనను కోరారు.

డిసెంబరులోగా వంతెనల నిర్మాణాలు పూర్తి చెయ్యాలి

చుట్టుగొంది వంతెనకు రు. 50 లక్షల మంజూరుచేస్తాం

కర్లపొదొర్ గెడ్డలో వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25

మండలంలో చేపట్టిన వంతెనల నిర్మాణం పనులను డిసెంబర్ లోగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. గురువారం ముంచంగి పుట్టు మండలంలో పర్యటించి లక్ష్మీపురం, బిరిగూడ వంతెన పనులు పరిశీలించారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో లక్ష్మీపురం పంచాయతీ కర్లాపోదర్ గెడ్డ పై వంతెన నిర్మించనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుగొంది వంతెన నిర్మాణానికి రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు పటిష్టమైన నాణ్యత పాటించాలని ఆదేశించారు. అనంతరం లబ్బూరు గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాల, ముంచంగిపుట్టు బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనాని పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు సాంఘిక

శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. ఆ తర్వాత మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అక్కడ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాలను సక్రంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాహసిల్దార్, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ జబ్బార్, పంచాయతీరాజ్ ఏఈ మురళి, పి ఐ యు ఏఈ వినిల్, ముంచంగిపుట్టు మండల తహసిల్దార్ రఫిజాన్, డిప్యూటీ తాసిల్దార్ అప్పలస్వామి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

కోలుకుంటున్న మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ

డాక్టర్ అన్నంరెడ్డి అనంతరావు కు కృతజ్ఞతలు తెలిపిన ఆయన అభిమానులు

స్టాఫ్ రిపోర్టర్, పాడేరు,గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జులై 25

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం గాయకుడిగా పేరుగాంచిన దుడ్డు సత్యనారాయణకు శాస్త్ర చికిత్స చేసిన అనంతరం కోలుకుంటున్నారు.కుల మత వర్గ బేధం లేకుండా, పార్టీలు, సంఘాలు అన్న తారతమ్యం లేకుండా నిత్యం ప్రజాసేవకు అంకితమై, గ్రామ చైతన్య పాదయాత్ర సంకల్పంకుడుగా, మన్యం గేయ రచయితగా, మన్యం గాయకుడిగా మన్య ప్రజల మన్ననలు పొందుతున్న దుడ్డు సత్యనారాయణ గత పది రోజుల క్రితం అనారోగ్యం తో సబ్బవరం అనన్య హాస్పిటల్ ల్లో చేరి, పరిస్థితి విషమంగా ఉండటంతో సర్జరీ చేసిన విషయం తెలిసిందే. ఐతే సర్జరీ విజయవంతం అవ్వడానికి కృషి చేసిన డాక్టర్ అన్నంరెడ్డి అనంతరావుకు మన్యం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ విషయమై మన్యం గాయకుడిని సంప్రదించగా ప్రస్తుతం నా ఆరోగ్యం నిలకడగా ఉందని, అభిమానులు కంగారుపడనవసరం లేదని నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవలోనే ఉంటానని, నా పాటల ప్రస్థానం ఆగదని అన్నారు. పూర్తిగా కోలుకున్నాక మన మన్యం యాసతో నా 12 వ పాటతో మీ ముందుకు వస్తానని మీడియా తో అన్నారు.

సి.టీ ఆపరేషన్స్ సెంటర్‌ను సందర్శించిన జీ.వీ.ఎం.సీ కమిషనర్



విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 25

మహా విశాఖ పట్నం నగరపాల సంస్థ ప్రధాన కార్యాలయంలో ని సిటీ ఆపరేషన్స్ సెంటర్ ను జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్ గురువారం సంద ర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా ఏ ఏ సేవ లు నిర్వహిస్తున్నారని పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్ ను అడిగి తెలుసు కున్నారు. సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా నగరంలో 500 సీసీ కెమెరాలు 83 జంక్షన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే 84 పబ్లిక్ అడ్రస్సిం గ్ సిస్టమ్స్, 50 స్మార్ట్ పోల్స్, 85 అత్యవసర కాల్ బాక్సులు, 10 వి.ఎమ్.డి బోర్డుల ద్వారా సేవలు కల్పిస్తూ జరుగుతుందని, సిటీ ఆపరేష న్స్ సెంటర్ ఎల్%ఇ%టి, ఫ్లూయింటిగ్రిడ్ నిర్వహణ లో కార్యకలాపాలను 24 గంటలు పర్యవేక్షించ డం జరుగుచున్నదని పర్యవేక్షక ఇంజనీర్ కమిషనర్ కు వివరించారు. అనంతరం కమిష నర్ సిటీ ఆపరేషన్స్ సెంటర్ ఉద్యోగుల వివరా లు, వారి విధులతోపాటు ప్రతిరోజు ప్రజల నుండి ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి పరిష్కరణ పై ప్రజల అభిప్రాయాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అందిస్తున్న సమాచార వివరాలు, పలు జంక్షన్ లలో సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీయగా.., వాటిని వివరిస్తూ, నగరంలో వీధి దీపాల నిర్వ హణ, కంపాక్టర్, క్లాప్ వాహనాలు కు జిపిఎస్ అనుసంధానం, ప్రజల సౌకర్యార్థం జీవీఎంసీ టోల్ ఫ్రీ నంబర్, వాట్సాప్ నంబర్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ పై నిత్య పరిశీలన మొదలై నవి సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా నిర్వహిం చడం జరుగుతున్నదని ఫ్లుయింటిగ్రిడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, ఆపరేషన్స్ మేనేజర్ సమీరా వివరించగా వాటిని సి.ఓ.సి స్క్రీన్ పై కమిష నర్ తిలకించారు. ప్రజలతో సిటీ ఆపరేషన్స్ సెంటర్ సిబ్బంది గౌరవప్రదంగా మాట్లాడాలని, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడా లని, టోల్ ఫ్రీ నెంబర్, వాట్సాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అధికారులకు చేరవేసి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సి.ఓ.సి సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. సి.ఓ.సి ద్వారా అన్ని సర్వీసులు పూర్తిస్థాయిలో నిర్వహణ జరిగేటట్లు పర్యవేక్షిం చాలని పర్యవేక్షక ఇంజనీర్ ను కమిషనర్ ఆదే శించారు. తదుపరి సందర్శనలో అన్ని సర్వీ స్ లను మరొకసారి సమీక్షిస్తానని కమిషనర్ తెలి పారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జి.వి.ఎం.సి కార్య నిర్వహక ఇంజనీరు సుబ్బారావు స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జీ వి.ఎం.సి కమిషనర్ సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గండి బాబ్జి

విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 25

జి వి ఎం సి కమిషనర్ సంపత్ కుమార్ ను కలిసిన గండి బాబ్జి. ఇటీవల నూతనంగా నియమింపబడిన మహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ సంపత్ కుమార్ ని గురువారం ఆయన కార్యాల యంలో గండి బాబ్జి కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనతోపాటు గండి వంశీ కూడా ఉన్నారు .

జీవీఎంసీ నూతన కమిషనర్ను కలిసిన.. కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి వెంకట రమేష్

ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 25

జీవీఎంసీ నూతన కమీషనర్ పి సంపత్ కుమార్ ని బాధ్యతలు తీసుకున్న సందర్భంగా 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 90వ వార్డు, కార్పొరేటర్ బొమ్మిడి రమణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ కు మొక్కను అందజేశారు.

27న జడ్పీ సర్వసభ్య సమావేశం

జడ్పీ సీ.ఈ.వో ఎం.పోలినాయుడు

విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 25

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించ నున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం. పోలినాయుడు తెలిపారు. ఈ మేరకు ప్రకటన జారీచేశారు. జూలై 27వ తేదీ ఉదయం 10.30గం.లకు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరుగుతుందని అన్నా రు.సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పీ సీ.ఈ.వో విజ్ఞప్తి చేశారు.

ఎస్ ఆర్ ఏ ఎస్ అప్పలనాయుడు వర్ధంతి..

కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే తనయుడు

గోపాలపట్నం, పెన్ పవర్, జూలై

పెందుర్తి నియోజకవర్గంలో గౌరీ సంఘం ఏర్పాటు చేసిన దివంగత నేత మాజీ మంత్రి అయినటువంటి ఎస్ ఆర్ ఏ ఎస్ అప్పలనాయుడు వర్ధంతి కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు తనయుడు మౌర్య సింహ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, బుద్ధ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అంతరాయం కలిగిన విద్యుత్ సమస్యకు లభించిన పరిష్కారం

బలపం సర్పంచ్ రమేష్ నాయుడు

చింతపల్లి జులై 25పెన్ పవర్

బలపం పంచాయతీలో వారం రోజులుగా అంతరాయం కలిగిన విద్యుత్ సమస్యకు గురువారం పరిష్కారం లభించిందని బలపం పంచాయతీ సర్పంచ్ కే రమేష్ నాయుడు అన్నారు. అల్పపీడన ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయతీలో గడచిన వారం రోజులుగా విద్యుత్ కు అంతరాయం ఏర్పడడంతో స్థానిక సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు చొరవతో విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేయడంతో స్పందించిన అధికారులు వెంటనే లైన్మెన్ ను పంపించి సమస్య పరిష్కరించడంతో బలపం పంచాయితీలోని వివిధ గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరించడం జరిగిందని, దీంతో పంచాయతీలోని వివిధ గ్రామాల ప్రజలు లైన్మెన్ కు, విద్యుత్ శాఖ అధికారులకు, సమస్య పరిష్కారానికి. చొరవ చూపిన సర్పంచ్ రమేష్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

జగన్‌కి ప్రజా సమస్యలు పట్టవా?

టిడిపి నేత బైరెడ్డి పోతన రెడ్డి

విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 25

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలపై ఏమాత్రం అభిమానం లేదని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షులు, ఆ పార్టీ జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతనరెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించే ఉద్దేశ్యం జగన్ అండ్ కో కి అనుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఓట్లతో గెలిచిన వైసిపి ఎమ్మెల్యేలు శాసనసభకు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే శాసనసభ సమావేశాల్లో పాల్గొని ప్రజా సమస్యలను ప్రస్తావించాలని వైసిపి ఎమ్మెల్యేలకు సూచించారు. గౌరవప్రదమైన సభలో పాల్గొని ప్రభుత్వానికి రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సిన అంశాలపై వైసిపి ఎమ్మెల్యేలు సూచనలు ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు తమకు తక్కువ సీట్లు ఇచ్చారనే అక్కస్సుతో జగన్ శాసనసభ సమావేశాలకు డుమ్మా కొడుతున్నారని భావించాల్సి వస్తుందని తెలిపారు. శాసనసభ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్లేనని పోతన రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంకా జగన్ కి అధికారం పై వ్యామోహం పోలేదని అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరు కాకుండా ప్రతిపక్ష హోదా కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించడాన్ని ఎద్దేవా చేశారు. దీన్నిబట్టి జగన్ కు రాష్ట్రం, ప్రజల కంటే అధికార దర్పమే కావాలని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం, అరాచకాలే తప్పా అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని, నియంత పాలన సాగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన జగన్ ఢిల్లీలో ఆందోళన నిర్వహించడాన్ని తప్పుపట్టారు. ఎన్డీఏ కూటమి సర్కార్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజా సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పోతన రెడ్డి స్పష్టం చేశారు.

విద్యుత్ లేక అంధకారంలో పది గ్రామాలు

ఐదు రోజులుగా విద్యుత్ లేక రాత్రీ పూట చిమ్మచీకట్లోనే జీవితం

విద్యుత్ పునరుద్ధరణ చేయాలని గ్రామస్తుల వేడుకోలు

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25.

ముంచంగిపుట్టు మండలంలో 10 గ్రామాల ప్రజలు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఐదు రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో గల సుజనకోట పంచాయతీ పరిధిలో వనుగుపుట్టు, గొడ్డిపుట్టు,తోటపుట్,బీటా, మల్లుడు పుట్టు, తలాబుతోట, నర్సిపుట్టు, సంకిడిగింది, సుజనపేట, కుమ్మరిపుట్టు గ్రామాలలో విద్యుత్ సరఫరా ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఆయా గ్రామాల గిరిజనులు అంధకారంలోనే మగ్గుతున్నారు. రాత్రి వేళల్లో చిన్నపిల్లలు, బాలింతలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై సంబంధిత లైన్ మెన్ దృష్టికి గత రెండు రోజులుగా అనేకసార్లు సమాచారం అందించినప్పటి విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించడం లేదని, గ్రామాల్లో గత అయిదు రోజులుగా విద్యుత్ సరఫరా లేక చిమ్మచీకట్లోనే మగ్గుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీటా గ్రామంలో కరెంట్ సరఫరా

లేక తాగునీరుకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ చేసి సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రేషన్ కార్డు లేని నూతన దంపతులకు రేషన్ పంపిణీ చేయండి

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ చింతూరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూలై 25



వివాహం చేసుకున్న నూతన దంపతులకు రేషన్ కార్డు లేకపోయినా రేషన్ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం చింతూరు కమాండ్ కంట్రోల్ రూం నుండి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత గ్రామాలలో పారిశుద్ధ్యం మెరగు పడాలని అన్నారు. బాధితులందరకి నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేయాలని చెప్పారు. కూరగాయలు 8వేలు, ఉల్లిపాయలు 22 వేల కిలోలు, కిరోసిన్, డీజిల్ 8 వేల లీటర్లు పంపిణీ చేయాలని అన్నారు. విద్యుత్తు లేని గృహాలకు కిరోసిన్ లేక డీజిల్ సరఫరా చేయాలని అన్నారు.గృహాలకు నష్టం వాటిల్లితే గుర్తించి ప్రభుత్వ పరంగా బాధితులకు తగిన సహాయం అందించాలని చెప్పారు. గరిష్టంగా అందరకి నిత్యావసర సరుకులు, బియ్యం, పప్పులు 22 వేల కేజీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరికైనా సరుకులు అందకపోతే గుర్తించి వారందరికి పంపిణీ చేయాలని ఆదేశించారు.అదనంగా నిత్యావసర సరుకులు అవసరమైతే ఇండెంట్ పెట్టి తీసుకుని రావాలని పేర్కొన్నారు.5 వేల టార్పాలిన్లు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా అవసరమైన వారికి అందుబాటులో ఉన్న టార్పాలిన్లు పంపిణీ చేయాలన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలకు ఐసిడి ఎస్ ద్వారా పోషకాహారం అందించాలని చెప్పారు. మల్లితోట, ఎ. గొందూరు గ్రామాలలో గత ఐదు రోజుల నుండి విద్యుత్తు సరఫా లేదని ఆయా గ్రామాలకు కిరోసిన్ లేదా డీజిల్ పంపిణీ చేయాలని చెప్పారు. చార్జిలైట్లు, టార్చ్ లైట్లు అందుబాటులో ఉంటే పంపిణీ చేయాలని అన్నారు. ఇప్పటి వరకు 5300 టార్చ్ లైట్లు చార్జింగ్ లైట్లు అందజేయడం జరిగిందన్నారు. దోమ తెరలు అడుగుతున్నారని, రెడ్ క్రాస్ ద్వారా అందిన రెండు వేల దోమ తెరలు ఇతర జిల్లాల నుండి వచ్చిన వెంటనే బాధితులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. ఎస్. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, చింతూరు పిఓ కావూరు చైతన్య, పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభవంతుల సాధికారత అవార్డులకు దరఖాస్తులు

అరకులోయ పెన్ పవర్ జూలై 25

దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల నుండి జాతీయస్థాయి అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అల్లూరి జిల్లా విభిన్న ప్రతిభవంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు జె. మాధవి పత్రిక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ నేషనల్ జస్టిస్, ఎంపవర్మెంట్ ఈ అవార్డులను అందజేస్తుందని ఆమె తెలియజేశారు. అర్హులు ఈనెల 31 వ తేదీలోగా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అప్లికేషన్లు, నామినేషన్లు కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే అనుమతిస్తారని పేర్కొన్నారు. ఎంపికైన వారికి డిసెంబర్ మూడో తేదీన అంతర్జాతీయ ఈ భిన్న ప్రతిభవంతుల దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు ప్రధానం చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ట్రైబల్ డిసిబుల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బి ధర్మ ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

"పెద్ద మాకవరం" కాలువలో గల్లంతైన యువకుని కోసం "5వ రోజు" గాలింపు

కన్నీరు మున్నేరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు

కొయ్యూరు పెన్ పవర్ జులై 25

విశాఖపట్నం నుండి స్వగ్రామమైన కొయ్యూరు మండలం శరభన్నపాలెం వెళ్లేందుకు వచ్చిన రీమల జయవర్ధన్ (బాబి) మార్గమధ్యంలో ఉన్న కొండవాగు కాలువ దాటేందుకు ప్రయత్నించి కాలుజారి జారీ కాలువలో కొట్టుకుపోయాడని కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరును పలువురిని కలసవేస్తుంది. గురువారం నాటికి 5వ రోజు కావడంతో ప్రముఖ పర్యాటక కేంద్రమైన గాది గుమ్మి జలపాతం వద్ద కుటుంబ సభ్యులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన గజ ఈతగాళు చే ఉదయం నుండి సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టిన ఎటువంటి ఆచూకీ లభించలేదని జయవర్ధన్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఎదుగుతున్న కొడుకు కుటుంబాన్ని ఆదుకుంటాడని అనుకునే సమయంలో అద్దాంతరంగా కాలువలకి కొట్టుకుపోయి తమకు కడుపుకోత మిగిల్చాడని తల్లిదండ్రులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు వారిని ఓదార్చేందుకు ఎవరు సాహసించడం లేదు. కాలువలో ఎక్కడైతే జారిపోయాడని అనుమానిస్తున్నారో ఆ ప్రాంతం నుండి గాదిగుమ్మి జలపాతం వరకు క్షుణ్ణంగా ఐదు రోజులు పాటు గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో తమ కొడుకు తమకు కనిపించడమే ఆందోళనలో జయ వర్ధన్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గాలింపు చర్యలను రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను.. ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక

అనకాపల్లి, పెన్ పవర్, జూలై 25

జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఎం.దీపిక ఆకస్మిక తనిఖీలు చేశారు. ఫిర్యాదు దారుల పట్ల జవాబుదారీ తనం వహించాలని, అలాగే పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మమేకమై ఫిర్యాదు దారుల పట్ల జవాబుదారీతనం వహించాలని, సమస్యల పై సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎటువంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు మరియు రవాణా జరిగే మార్గాలలో ఆకస్మిక, డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తీవ్రమైన కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని, రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తనిఖీల్లో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు, ఎస్సై తేజేశ్వరరావు మరియు సిబ్బంది హాజరు గా ఉన్నారు.

పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వెటర్నరీ అసిస్టెంట్: జోరంగి అనుష్క

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 25

తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల వలన పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పాడి పశువుల యొక్క రైతులు అప్రమత్తంగా ఉండాలని సీలేరు గ్రామ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ జోరంగి అనుష్క రైతులకు వివరించారు.పాడి పశువులకు కూడా ఈ వాతావరణం లో జలుబు,దగ్గు, జ్వరాలు వస్తాయని,అలాగే ఇతర ఏ రకమైన అనారోగ్య సమస్యలు సంభవించిన రైతులు తమకు సమాచారం అందించాలని ఆమె తెలిపారు. పార్వతీ నగర్ గ్రామంలో ఆమె పలు పశువులకు మేకలను పరిశీలించారు. మేకల కు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముద్దాన లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం సింహాచలం అప్పన్న కల్యాణం

సింహాచలం, పెన్ పవర్, జూలై

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

రూ. 34వేల విలువగల అక్రమ కలప పట్టివేత

కొయ్యూరు పెన్ పవర్ జూలై 25:

ముందుకు సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు దాడులు నిర్వహించి రూ. 34 వేల విలువగల అక్రమ కలప పట్టుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవలస అటవీ రేంజ్ అధికారిణి శివరంజని నేతృత్వంలో కొయ్యూరు ఫారెస్ట్ సెక్షన్ అధికారి నూకరాజు, ఎఫ్ బి ఓ లు భూషణం, రమణ, నాగేశ్వరరావు, గోపి, మండలంలో ఆడాకుల బాలారం పరిసర గ్రామాల్లో దాడులు నిర్వహించి తరలించడానికి సిద్ధంగా ఉంచిన 10 నల్ల మద్ది దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేంజర్ శివరంజని మాట్లాడుతూ... అక్రమంగా కడప తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

రామగడ్డ గ్రామానికి చాప గడ్డ మెయిన్ రోడ్ నుండి ఉన్న రోడ్డును బాగు చేయించాలి

దేవరపల్లి, లకవరపుపేట, పెదవలస గ్రామస్తుల అభ్యర్థన

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై25

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ రామగడ్డ గ్రామానికి చాపగడ్డ మెయిన్ రోడ్డు నుండి ఉన్న మట్టి రోడ్డును తారు రోడ్డుగా నిర్మించాలని మూడు పంచాయతీల ప్రజలు కోరుతున్నారు. దేవరపల్లి పంచాయతీ కేంద్రం నుండి రామగడ్డకు తారు రోడ్డు ఉన్నప్పటికీ, రామగడ్డ నుండి చాప గడ్డ మెయిన్ రోడ్డు వరకు ఉన్న ఒక కిలోమీటర్ రోడ్డు మట్టి రోడ్డుగా అధ్వానంగా ఉంది. పెదవలస, దేవరపల్లి, లకవరపు పేట పంచాయతీ ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే రింతాడ లేదా ఏబులం మీదుగా కాకుండా రామగడ్డ మీదుగా వస్తే దూరం తగ్గటంతో పాటు సమయాభావం కలిసి వస్తుంది. దీంతో మూడు పంచాయతీల ప్రజలు రామగడ్డ మీదుగా రాకపోకలు సాగిస్తూ ఉంటారు. చాప గడ్డ మెయిన్ రోడ్డు నుండి రామగడ్డ వరకు సుమారు ఒక కిలోమీటర్ దూరం ఉంటుంది. వర్షం పడితే ఈ మార్గంలో ప్రయాణించటం ప్రమాదమే

అవుతుంది. రామగడ్డ వాసులు నిత్యవసర సరుకుల కొరకు మండల కేంద్రానికి రావాలన్నా, చింతపల్లి వెళ్లాలన్న ఈ మార్గం గుండె రావాలి. ఎన్నోసార్లు ఈ రోడ్డు కొరకు ప్రతిపాదనలు పంపించినప్పటికీ రోడ్డు నిర్మాణంలో అలసత్వం కనిపిస్తుంది. రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ

అనుమతులు లేకపోవటమా... లేక అధికారుల అలసత్వమా... లేక నిధుల లేమియా తెలవటం లేదు. ఈ రోడ్డు నిర్మిస్తే మూడు పంచాయతీల ప్రజలకు మండల కేంద్రానికి రావడానికి అనువుగా ఉంటుంది. కావున ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

భారీ వర్షాలకు మద్దిగరువులో మాజీ సర్పంచ్ ఇల్లు ధ్వంసం

గాలికి టిడిపి కార్యకర్త షాప్ పైకప్పులు ఎగిరివేత!

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/జి. మాడుగుల,గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జులై 25

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో గృహాలు కూలటం, వంతెనలు కొట్టుకుపోవడం వంటి సంఘటనలు జరిగాయి.జి. మాడుగుల మండలం మద్దిగరువు గ్రామంలో బొయితిలి పంచాయతీ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిడారి బీమ్ బాబు యొక్క పెంకుటిల్లు గత వారం పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తడిచి గురువారం ఇంటి పై కప్పు, గోడలు ధ్వంసమయ్యాయి. అలాగే అదే గ్రామానికి చెందిన మరొక తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముక్కలి చంటిబాబు యొక్క షాపు యొక్క రేకులు విపరీతంగా వీస్తున్న గాలులకు కొట్టుకుపోయాయి. మండలంలో వర్షాలకు శిథిలమైన గృహాలకు, షాపులకు, వ్యవసాయ పంట పొలాలకు నష్టపరిహారం అంచనా కట్టి ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు కిడారి బీమ్ బాబు,కిడారి రమేష్ ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

అల్లూరి స్మారక మందిరంలో "నూతన విగ్రహం"

ఆసక్తిగా తిలకించిన సీఐ,ఎస్ఐలు, రాజేంద్రపాలెం సర్పంచ్.

కొయ్యూరు పెన్ పవర్ జూలై 25

మండల కేంద్రమైన రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు స్మారక మందిర పునరుద్ధరణ పనుల్లో భాగంగా గురువారం సుమారు రూ. 5 లక్షల విలువగల అల్లూరి సీతారామరాజు నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అత్యంత వినూత్నంగా ఉన్న ఈ విగ్రహ ఏర్పాటులో కొయ్యూరు సీఐ వెంకటరమణ, కొయ్యూరు మంప ఎస్ఐలు రామకృష్ణ ,లోకేష్ కుమార్, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం తదితరులు పాల్గొని విగ్రహాన్ని ఆసక్తిగా తిలకించారు. విగ్రహం యొక్క ప్రత్యేకతను క్షత్రియ సంఘం తరుపున విచ్చేసిన కాంట్రాక్టర్ ను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన



సింహాచలం, పెన్ పవర్, జూలై

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలియా కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొన్ని తరించారు.

వర్షాలకు కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న సర్పంచ్ సమిడే వెంకటపూర్ణిమ

హుకుంపేట,పెన్ పవర్,0జులై 25

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజల యొక్క చాలా ఇండ్లు దెబ్బతిన్నాయి. హుకుంపేట సర్పంచ్ సమిడే వెంకట పూర్ణిమ వర్షాలు కారణంగా దెబ్బతిన్న ఇళ్లను గురువారం పరిశీలించారు. వర్షాలకు ఇల్లు ధ్వంసమైన వారి వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని, ప్రభుత్వ నుండి వచ్చే నష్టపరిహారాన్ని అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో వర్షాలు కారణంగా పంట నష్టం గాని, ఇల్లు కూలిపోవటం గాని జరిగితే తమకు తెలియజేయాలని సర్పంచ్ పూర్ణిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వీఆర్వో కొండబాబు పాల్గొన్నారు.

ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలి

వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడా సురేష్ కుమార్

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై25

అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో ఎడతెరిపిలేని వర్షాలు పడుతుండటంతో ఆశ్రమ పాఠశాలల్లో నివాసం ఉంటున్న విధ్యార్థిని,విధ్యార్థులు రోగాల భారిన పడే అవకాశాలున్నందున పాడేరు డివిజన్ 11మండలాలలో ఉన్న ప్రతీ ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ కూడా సురేష్ కుమార్ అధికారులను కోరారు.హాస్టల్స్ లో సరైన వసతులు అందుతున్నాయా లేదా!. మంచినీటి వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా స్కూల్ లో విద్యుత్ సరఫరా సక్రమంగా అందుతుందా చీకట్లో మగ్గుతున్నారా! విధ్యార్థుల బాగోగులు చూడటానికి సంబంధిత ప్రధానోపాధ్యాయులు,వార్డెన్,అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నారా లేదా,స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా ఈ సీజన్ లో స్కూల్ లో ఫాగింగ్/స్ప్రేయింగ్ చేయించారా లేదా!విధ్యార్థులు నివాసం ఉంటున్న భవనాలు శిధిలావస్థలో ఏవైనా ఉన్నాయా అన్న విషయం పట్ల క్షుణ్ణంగా ఆ మండలం పరిధిలో ఉన్న ఏ.టీ.డబ్ల్యూలు బాధ్యతగా చూడాలని ఈ సందర్భంగా కోరారు.వాతావరణంలో మార్పులు వలన విధ్యార్థులుజ్వరాలు,సీజనల్ వ్యాధులు,చర్మవ్యాధుల

బారినపడే అవకాశం ఉన్నందున సంబంధిత స్కూల్ భాధ్యులు చొరవ తీసుకుని వైద్య సిబ్బందిని సంప్రదించి మెడికల్ క్యాంప్ నిర్వహించాలని ఆయన కోరారు.

ప్రాధమిక పాఠశాలలకు సెలవు

జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 25

అల్లూరి సీతారామరాజు జిల్లాలో వర్షాలు నేపధ్యంలో అన్ని ప్రాధమిక పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. అదేవిధంగా పునరావాస కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు సెలవులు కొనసాగించాలని పేర్కొన్నారు.ఆశ్రమ పాఠశాలలు,ఉన్నత పాఠశాలలు,గురుకుల పాఠశాలలు శుక్రవారం (26.7.24) నుండి తరగతులు నిర్వహించాలని చెప్పారు.

తుఫాను వలన మండలంలో జరిగిన నష్టం వివరాలు సేకరించండి

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 25

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ఎటువంటి నష్టం ఏర్పడిన వెంటనే వాటి వివరాలను సేకరించాలని గూడెం కొత్త వీధి మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు కోరారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో గత వారం రోజులుగా తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని ఈ వర్షాల వలన అనేక ప్రాంతాలలో ఇండ్లు, పశువుల షెడ్లు వంటివి అధికంగా నష్టం జరిగినట్లుగా వివిధ పత్రికల్లో సమాచారం వస్తుందని దీనిని ఆధారంగా ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని సచివాలయ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తిస్థాయి వివరాలను సేకరించి వాటిని సకాలంలో

పంపించాలని ఆయన కోరారు.అలాగే మండలంలోని అంగన్వాడీ భవనాలు,పాఠశాల భవనాలు ఏమైనా తాత్కాలిక మరమ్మత్తులకు గురైతే వాటి వివరాలను కూడా సేకరించి సకాలంలో అందించాలని ఆయన కోరారు.అలాగే ఐ ఎస్ ఎల్ హౌస్ హోల్డ్ సర్వే కూడా పూర్తిగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ట్రైబల్ వెల్ఫేర్,ఏఈ ఆర్డబ్ల్యూఎస్ భగవంత రావు,ఏఈ పిఆర్ కే జ్యోతి బాబు, గూడెం కొత్తవీధి ఈఓపిఆర్డి జె.పాపారావు తో పాటు పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో భారీ అన్న సమారాధన

కొయ్యూరు,పెన్ పవర్ జూలై 25

కొయ్యూరు మండలంలోని శింగవరం గ్రామంలో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద గురువారం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ భారీ అన్న సమారాధన కార్యక్రమానికి సీఐ పీ.వెంకటరమణ, ఎస్సై రామకృష్ణ, మంప ఎస్సై లోకేష్ కుమార్ లతో పాటు మండలంలోని పలు శాఖల అధికారులు, సిబ్బంది విచ్చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి, ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీఐ వెంకటరమణ, పోలీసు సిబ్బందితో కలిసి భక్తులకు, ప్రజలకు స్వయంగా భోజనాలను వడ్డించారు. ఏపీ ఎస్పీ కానిస్టేబుళ్లు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆర్ఐటిఐ లో మిగులు సీట్లకు 27న రెండవ కౌన్సిలింగ్

ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ రాజారావు

చింతపల్లి జులై 25 పెన్ పవర్

చింతపల్లి ప్రభుత్వ ఆర్ఐటిఐ లో మిగులు సీట్లకు పదవ తరగతి ఉత్తీర్ణిత పొందిన విద్యార్థిని, విద్యార్థుల నుంచి రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని చింతపల్లి ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోని ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పదవ తరగతి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రంతో పాటు కుల, ఆదాయ, రేషన్ కార్డు ఆధార్ కార్డులు తీసుకురావాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు:9866108607, 9494377833 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

లైఫ్ సేవింగ్ సంఘటన

విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 25

మానసిక రుగ్మత కారణముగా ఆత్మ హత్య చేసుకోవడా నికి ప్రయత్నించిన మహిళను ప్రజల సహాయం తో కాపాడిన నగర పోలీసులు,గురువారం నగరంలో గల అక్కయ్యపాలెంలో నివాసం ఉంటున్న ఒక మహిళ తన మానసిక రుగ్మత కారణముగా ఆత్మ హత్య చేసుకోవ డానికి ఆర్కే బీచ్ ఏరియా వద్ద బీచ్ లోనికి ప్రమాధ . కరముగా వెళ్ళడం జరిగినది, అక్కడే ఉన్న ప్రజలు, వెహికల్ చెకింగ్ నందు విధులు నిర్వ హిస్తున్న ట్రాఫిక్ పోలీసు వారు కలిసి తక్షణం సదరు మహిళను నిలువరించి, ఆత్మ హత్య నుండి కాపాడడం జరిగినది, ఆమె మానసిక ఆరోగ్యం కోసం మెడిసన్స్ వాడుతు న్నట్లు తెలుసుకున్న పోలీసు వారు బాదితురా లికి కౌన్సిలింగ్ చేసి, తన భర్త అయిన కాట రాజు కి అప్పచెప్పటం అయినది. తక్షణం స్పం దించి, సకాలంలో బాదితురాలను ఆత్మహత్య చేసుకో కుండా కాపాడిన పోలీసు సిబ్బందిని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., ప్రత్యేకముగా అభినందించారు.

మత్స్యగెడ్డ లో ఫైబర్ బోటులు ఏర్పాటు చేస్తామన్న ఐటిడిఎ పిఓ అభిషేక్

కుమ్మరిపుట్టు రేవు వద్ద ఐరన్ వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ.

-గిరిజనసంఘం నేత శిరగం గాసిరం

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25.

ముంచంగిపుట్టు మండలం, సుజనకోట పంచాయతి కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డ వద్ద ఫైబర్ బోటు త్వరలోనే అందించేందుకు చర్యలు తీసుకుంటానని, ఇవే కాకుండా మత్స్యగెడ్డలో ఐరన్ వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ హామీ ఇచ్చినట్లు గిరిజన సంఘంనేత శిరగం గాసిరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సుజనకోట పంచాయతీలో మత్స్య గెడ్డ అవతల వైపు ఉన్న 12 గ్రామాల ప్రజలు నిత్యం మండల కేంద్రంలోను, సచివాలయం లోను వారి నిత్య అవసరాల కోసం, రోజువారి కూలి కోసం నిత్యం గెడ్డ దాటి రాకపోకలు కొనసాగిస్తూ, ఈ గెడ్డవల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా నేపథ్యంలో మండల పర్యటనకు వచ్చిన పాడేరు ఐటిడిఏ అధికారి దృష్టికి ఈ సమస్యను తీసుకు వెళ్లడం జరిగింది అన్నారు. ఈ సమస్య మీద ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ స్పందిస్తూ ఫైబర్ బోటుతో పాటు ఐరన్ వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు గాసిరావు తెలిపారు. 15 సంవత్సరాల ముందర ఇచ్చిన బోటులు పూర్తిగా పాడైపోవడంతో గెడ్డ దాటాలంటే ప్రాణం అరచేతుల్లో పెట్టుకోవలసి వస్తుంది అన్నారు. అందుకే ఫైబర్ బోటులు మంజూరు చేయాలని కోరమని, దీనికి సానుకూలంగా స్పందించిన ప్రాజెక్ట్ అధికారి బోటు మంజూరుకి కృషి చేస్తామ న్నారని తెలిపారు. మత్స్యగెడ్డలో వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఫైబర్ బోట్లు మంజూరుకి, ఐరన్ వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ముంచంగిపుట్టు ఆశ్రమ పాఠశాలలలో మలేరియా మందు పిచికారి స్ప్రేయింగ్ కార్యక్రమం

250 మంది విద్యార్థులకు మలేరియా పరీక్ష నిర్వహణ

కిలగాడ పిహెచ్ సి వైద్యాధికారి రమేష్ -మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేశ్వరరావు

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు 1,2 తో పాటు ఆశ్రమ బాలికల పాఠశాల 1,2 లో మలేరియా మందు పిచికారి నిర్వహించినట్టు మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో గల ఈ నాలుగు పాఠశాలలో తమ సిబ్బందితో మలేరియా స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. కిలగాడ పిహెచ్ వైద్య అధికారి రమేష్ ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు మలేరియా పరీక్షలు నిర్వహించమని, ఒకరికి మాత్రమే మలేరియా ఉన్నట్లు తేలడంతో పూర్తి నిర్ధారణ పరీక్ష కొరకు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రక్త నమూనాలను పంపినట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా మండల పరిధిలో గల లబ్బూరు, పనసపుట్టు, కిలగడ, బంగారుమెట్ట పాఠశాలలలోనూ మలేరియా పిచికారి గతంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాణిక్యాలరావు, వార్డెన్ ధనుర్జాయ్, ఎస్ రాంబాబు, జయ అశోక్ కుమార్, గిరీష్ బాబు, తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పరిమితులు లేకుంటే కఠిన చర్యలు...

పాచిపెంట పంచాయతీ కార్యదర్శి

సాలూరు పెన్ పవర్ జులై 25

పాచిపెంట పంచాయతీలో 1994 ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ నందలి సెక్షన్ 121/ పట్టణాభివృద్ధి చట్టం సెక్షన్ 1975 ప్రకారం పంచాయతీలో నిర్మాణాలకు పంచాయతీ తీర్మానం తప్పనిసరిగా ఉండాలని, లేనిచో పై చట్టం కింద సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని, న్యాయస్థానాలలో దావా వెయ్యబడును అని గ్రామ పంచాయతీ గ్రామ కార్యదర్శి బి. నవీన్ హెచ్చరించారు.



అంబులెన్స్ లేని "రాజేంద్రపాలెం" పిహెచ్ సి

కొయ్యూరు పెన్ పవర్ జూలై 25:

కాలం చెల్లిన అంబులెన్స్ ఉన్న, కాస్త సాంకేతిక లోపంతో మూలపడటంతో ప్రస్తుతం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ లేకుండా పోయింది. దీనితో ప్రాథమిక కేంద్రానికి అత్యవసర కేసులను తీసుకో రావాలన్న, మరల స్వగ్రామాలకు తరలించాలన్న, అంబులెన్స్ లేక రోగులు, గర్భిణీలు వారి బంధువులు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర సమయాల్లో గర్భిణీలు, రోగులు ఆటోల వంటి ప్రైవేటు వాహనాలపై ఆధారపడక తప్పడం లేదు. ప్రస్తుతం సాంకేతిక లోపంతో ఉన్న అంబులెన్స్ ను రిపేర్ చేయడం కంటే, నూతన అంబులెన్స్ ను మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఆధార్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వైసిపి నాయకులు అరుణ్, బాబి

గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జులై 25

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రస్తుతం ఆధార్ అనుసంధానం తప్పనిసరి కావటంతో ప్రతి ఒక్కరు ఆధార్ నమోదు చేయించుకోవాలని మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, మండల వైసీపీ నాయకులు కోర్ర బాబి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో సచివాలయం వద్ద ఉచిత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ నెల 28వ తారీకు వరకు నిర్వహించే ఈ ఆధార్ కేంద్రాన్ని పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తుఫాను కారణంగా గృహాలు దెబ్బతిన్న బాధితులకు బియ్యం పంపిణీ

తహసిల్దార్ రామకృష్ణ

చింతపల్లి జూలై 25 పెన్ పవర్

తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో దెబ్బతిన్న సుమారు 22 గృహాలకు సంబంధించి పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను ఆదుకునే క్రమంలో తమ శాఖ ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరిగిందని స్థానిక తహసిల్దార్ టి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలుచోట్ల పూరి గుడిసెలు వర్షాల కారణంగా దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న గృహాలను గుర్తించి బాధితుల వివరాలు సేకరించడం జరిగిందని, ఆ వివరాలను జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగింది అన్నారు. ముందస్తుగా బాధితులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొట్టడం కృష్ణమూర్తి, వీఆర్వో ఎస్ కృష్ణారావు, రెవిన్యూ సిబ్బంది ప్రసాద్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

ముంచంగిపుట్టు సిహెచ్ సి లో ప్రతి గురువారం గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేస్తాం

సిహెచ్ సి సూపరిండెంట్ కే.గీతాంజలి

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25

ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు ప్రతి గురువారం స్కానింగ్ చేయబడునని సిహెచ్ సి సూపరిండెంట్ కిముడు గీతాంజలి తెలిపారు. గురువారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ గురువారం 27 మంది గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసినట్టు ఆమె తెలిపారు. ప్రతి గురువారం మండల పరిధిలో గల 23 పంచాయతీల గర్భిణీ స్త్రీలు ఈ సదుపాయని వినియోగించు కోవాలన్నారు. మండల పరిధిలో స్కానింగ్ సౌకర్యం లేనప్పుడు గర్భిణీ స్త్రీలు పాడేరు తదితర ప్రాంతాలకు వెళ్లి స్కానింగ్ కొరకు ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు మన మండలంలోనే సిహెచ్ సి లో స్కానింగ్ సౌకర్యం కల్పించడంతో గర్భిణీ స్త్రీలు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి గురువారం వచ్చి స్కానింగ్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, గైనికాలజిస్ట్ డాక్టర్ కాశీ విశ్వనాథం, డాక్టర్ మోబిన పాల్గొన్నారు.

పిల్లలను సంరక్షించండి పిల్లలను చదివించండి

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై25

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరు గ్రామంలో పిల్లలను సంరక్షించండి, పిల్లలను చదివించండి అంటూ జీకే వీధి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఏ లక్ష్మీదేవి వారి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి మోహిని అవగాహన కార్యక్రమాన్ని కల్పిస్తూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె దుప్పుల వాడ సెక్టర్ లోని సీలేరు టీచర్స్ కాలనీలో అంగన్వాడీ కార్యకర్తలు,గర్భవతులు, బాలింతలు పిల్లలతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం 100 రోజులు ఉంటుందని, ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించడం జరుగుతుందని, పిల్లలను ఏ విధంగా సంరక్షించాలో వివరించడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తరలించాలని పౌష్టికాహారాన్ని ఇప్పించాలని సూచించారు. ఏ ఒక్కరూ నిరాక్షరాస్యులు కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సదా అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ మోహిని, మహిళా పోలీస్ రేవతి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శివ సన్నిధిలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు

పార్వతీపురం పెన్ పవర్ జూలై 25

మండలంలోని అడ్డాపు శీల గ్రామ సమీపంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామిని; జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు పూర్ణ కుంభంతో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కలెక్టర్ కు తీర్థప్రసాదాలను పురోహితులు అందజేశారు. ఈ సందర్భంగా స్వయంభూగా వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ విశిష్టతను, పురాతన చరిత్రను పురోహితులు;కృష్ణ చంద్ర శర్మ, కలెక్టర్ కు వివరించారు.

బడి తోటలు నిర్వహించాలి... కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం పెన్ పవర్ జూలై 25

పాఠశాలల్లో బడితోటలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. విద్యాశాఖ అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల బోధనా ప్రమాణాలతో ఆరోగ్యము పట్ల శ్రద్ధ వహించాలన్నారు. రక్త హీనత నివారణ పట్ల దృష్టి సారించి పాఠశాల స్థాయి నుండి పర్యవేక్షణ చేసి విద్యార్థుల ఆహార అలవాట్లలో మార్పులు తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ప్రతి పాఠశాలలో బడి తోటలు (కిచెన్ గార్డెన్) నిర్వహించి ఆకుకూరలు, క్యారెట్, బీట్ రూట్, చిక్కుడు వంటి పోషకాహారాలను పండించి మధ్యాహ్న భోజన పథకంలో వినియోగించాలని ఆయన చెప్పారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, తాగు నీరు పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. తాగునీటి ట్యాంక్ లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆయన అన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని, రన్నింగ్ వాటర్ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, అవసరమైతే చెత్త బుట్టలు పెట్టాలని ఆయన సూచించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల ఆరోగ్యానికి హాని చేసే

తినుబండారాలు పట్ల దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. పిల్లల్లో మంచి ఆహారపు అలవాట్లు వచ్చినపుడు ఆరోగ్యం బాగుంటుందని తద్వారా విద్యాపై దృష్టి సారించగలరని ఆయన అన్నారు. విద్యా బోధన పక్కాగా ఉండాలని, విద్యార్థుల ప్రమాణాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల పాఠ్యాంశాలు సకాలంలో పూర్తి చేయడమే కాకుండా నోట్ పుస్తకాలు, వర్క్ బుక్ లు ఉపాధ్యాయులు

పరిశీలించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవాటు చేయాలని, సైన్స్ ఎగ్జిబిషన్ లు తరచూ నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యతో పాటు క్రీడలలో ప్రోత్సహించాలని ఆయన ఆదేశించారు. మండలాల్లో ఏ క్రీడలలో ఎక్కువ ఆసక్తి ఉన్నది గుర్తించి అటువంటి వాటిలో ప్రోత్సహించడం వలన సహజ నైపుణ్యంతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరు ఆయన సూచించారు.

కాలువలు కోతకు గురికాకుండా చూడాలి...

కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం పెన్ పవర్ జులై: 25

తోటపల్లి ప్రాజెక్టు రక్షణ కట్టలు, ప్రధాన కాలువలు కోతకు గురు కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు ప్రధాన కుడికాలువ, స్పిల్ వే రెగ్యులేటర్ నీటి ప్రవాహస్థాయిని గురువారం పరిశీలించారు. తోటపల్లి ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటరీ వద్ద మిషనరీ కాంపోనెంట్స్,సాగు నీటి విడుదల చేసే గేటులను చూసారు.; ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు. తోటపల్లి ప్రాజెక్టు బ్యారేజీ వద్ద నీటి నిల్వ స్థాయి, ప్రాజెక్ట్ కింద ఆయకట్టుకు అందుతున్న సాగునీరు, విస్తీర్ణము, మిగుల జలాల విడుదల , ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద ముంపు గ్రామాలు, తదితర విషయాలపై ఇంజనీరింగ్ అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ ఇరువైపులా ఉండే బండలను

వర్షాల వల్ల కోతకు గురి కాకుండా ప్రత్యేక పర్యవక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన గుర్రపు డెక్క నివారణకు శాస్త్రీయ, సాంకేతిక శాశ్వత పరిష్కారం కనుగొనాలని సూచించారు. తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు కాలువల నిర్వహణ పక్కాగా చేపట్టాలని అన్నారు. తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు, కాలువల నిర్వహణకు లష్కర్ల కొరత ఉన్నందున శాశ్వత ప్రాతిపదికన నియమించాల్సి ఉందని, తోటపల్లి పిల్ల కాలువల త్రవ్వకం కోసం భూమి సేకరించాల్సిందని, ప్రధాని కుడి కాలువ శివారు భూములకు సాగు నీటి కొరత లేకుండా సాఫీగా సరఫరా అయ్యేందుకు కుడి ప్రధాన కాలువలను కొన్ని రీచ్ ల వద్ద సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు జరిపించాలని కలెక్టర్ దృష్టికి ఇంజనీరింగ్ అధికారులు తీసుకువచ్చారు. సాగునీటి కాల్వ పనులకు సక్రమంగా నిధులు వినియోగానికి తగిన యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రఘు, జే ఈ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలి... మన్య ఉద్యోగులు...

పార్వతీపురం పెన్ పవర్ జూలై 25

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గురువారం ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ నేతలు మాట్లాడుతూ తమ బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలి అని, ప్రతీ నెలా జీతాలు చెల్లించాలి అని తెలిపారు.

వ్యాపార నైపుణ్యాలు పెంచుకోండి ... ఉపాధి పొందండి...

పార్వతీపురం పెన్ పవర్ జూలై 25

వ్యాపార నైపుణ్యాలు పెంచుకోవాలని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ కోరారు. నైపుణ్యాలతో అద్భుతమైన అవకాశాలు వస్తాయని, పలువురికి ఉపాధి కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆశా దీపాలుగా నిలవగలరని అన్నారు. పార్వతీపురం ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా పరిశ్రమల సంస్థ, నాబార్డు తదితర సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు., ఇతర రంగాలను విభజించి వాటి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. అరత, వనరులు ఉన్న అభ్యర్థులకు రుణాల మంజూరులో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ స్వంత కాళ్ళ మీద నిలబడాలి అనేది లక్ష్యం అన్నారు. అవసరమైన శిక్షణ ఇచ్చుటకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగితే పలువురికి ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఒత్సాహికుల నుండి ప్రతి నెల దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన చెప్పారు. వ్యాపార నైపుణ్యాలు పెంచుకోవాలని ఆయన సూచించారు. కోటి రూపాయలు వరకు రుణాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఔత్సాహికులు సీతానగరం మండలం నుండి బంకూరు హేమలత మాట్లాడుతూ రుబ్బు మిషను ఉందని, దానిని విస్తరించుటకు ప్రయత్నిస్తున్నామని, రుణాలు మంజూరు చేయాలని కోరారు. గరుగుబిల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన సీరపు శంకర రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకం క్రింద రుణాలు పొంది యూనిట్ నెలకొల్పి ఆరు కుటుంబాలకు ఉపాధి కల్పించామని చెప్పారు. అగ్రికల్చర్ బి.ఎస్సి చదివి తేనె తయారి పరిశ్రమను నిర్వహిస్తున్న వర్మ మాట్లాడుతూ తేనె తయారి చేస్తున్నామని, మార్కెటింగ్ కు సహకరించాలని కోరారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్,; జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు సాయి కుమార్, నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ దినేష్ కుమార్ రెడ్డి, ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ బి బి సాహు, ఖాదీ పరిశ్రమల బోర్డు అభివృద్ధి అధికారి రవి కుమార్ , ఔత్సాహికులు పాల్గొన్నారు.

చెరువుల్లో ఆక్రమణలు తొలగించండి

చెరువుల్లో జారీ చేసిన పొజిషన్ సర్టిఫికెట్లపై దర్యాప్తు చేయించండి

లక్ష్మినాయుడు చెరువు, నెల్లి చెరువు, లంకెల చెరువు, బిళ్ళబంద ల్లో ఆక్రమణలు తొలగించాలి

చెరువుల్లో పక్కాభవనాలు నిర్మాణాలు జరుగుతున్న చర్యలు తీసుకోలేదు

పార్వతీపురం తాసిల్దారును కోరిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు

పార్వతీపురం పెన్ పవర్ జూలై 25

పార్వతీపురంలోని చెరువుల్లో ఆక్రమణలు తొలగించాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్లి వెంకట రమణారావు, జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు సిగడాం భాస్కరరావు, జిల్లా అధికార ప్రతినిధి రేజేటి దయామణి తదితరులు కోరారు. గురువారం పార్వతీపురం తాసిల్దార్ కే. ఆనంద్ రావును కలిసి వారు పార్వతీపురంలో కబ్జాకు గురైన చెరువుల విషయమై చర్చించారు. పార్వతీపురం లోని నెల్లిచెరువు, లంకెల చెరువు, లక్ష్మీ నాయుడు చెరువు, దేవుడి బంధ, బిళ్ళ బంధ, కొత్తచెరువు, కోదువానిబంధ, సంఘం నాయుడు చెరువు, కామయ్య బంధ, వరహాలు గెడ్డ తదితరవి ఆక్రమణలకు గురయ్యాయన్నారు. తక్షణమే వాటిలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా చెరువుల్లో పక్కా భవనాలు నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత శాఖలకు చెందిన సిబ్బంది, అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. చెరువుల్లో జారీ చేసిన పొజిషన్ సర్టిఫికెట్ల పై దర్యాప్తు జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పార్వతీపురాన్ని జిల్లాగా ప్రకటించాక స్థలాలు ధరలు, పెరగడంతో అక్రమార్కులు ఇష్టానుసారంగా చెరువులను ఆక్రమించారన్నారు. ఆయా చెరువులో ఆక్రమణలు తొలగించి సాగు, తాగునీటికి ఉపకరించే చెరువులను సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నాయుడు చెరువులో 54 లంకెల చెరువులో 16 ఆక్రమణలను గుర్తించడం జరిగిందన్నారు.నెల్లి చెరువులో ముగ్గురిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. చెరువుల్లో ఆక్రమణలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామన్నారు. పొజిషన్ సర్టిఫికెట్ల జారీతో పాటు చెరువుల్లో స్థలాల ఆక్రమణల వెనుక తాసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుతో పాలకొండ ఎమ్మెల్యే భేటీ

పాలకొండ పెన్ పవర్ జూన్ 25

పాలకొండ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలియపరుస్తూ వినతి పత్రం పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ అందజేసారు. వినతి పత్రంలో ఉన్న పలు సమస్యలపై సానుకూలంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించారు అని ఎమ్మెల్యే నిమ్మక జయ కృష్ణా తెలిపారు.

తెలుగుదేశం పార్టీ సేవే లక్ష్యంగా..
నలభై ఏండ్లు అంకితంతో నందవరపు సోములు ప్రయాణం

41ఃఃః